రేపటి నుంచి 'వికసిత్ కృషి సంకల్ప అభియాన్'

వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ పై శాస్త్రవేత్తలతో చర్చిస్తున్న క్రీడా డైరెక్టర్ వీకే సింగ్, తదితరులు

సైదాబాద్, మే 27: కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గురువారం నుంచి 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని సంతోష్‌నగర్‌లోని మెట్ట వ్యవసాయ పరిశోధన (క్రీడా) కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సింగ్ అన్నారు. క్రీడాలో అధికారులకు 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్' పై మంగళవారం సన్నాక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు వారాలపాటు జరిగే కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో 700 జిల్లాలలో కొనసాగుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు అనుసరించాల్సిన అనేక వ్యవసాయ ఆధునిక పద్ధతులుతోపాటు, సాంప్రదాయ ఎరువులు, వాటి వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 'వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నోడల్ అధికార్లు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ నాగార్జున కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్

సైదాబాద్, మే 27 : కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకి కట్టుబడి ఉన్నామని, ఏ సమస్యలున్ను తన దృష్టికి తీసుకురావాలని సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణర వీందర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఏపీఏయూ కాలనీలో రూ.16 లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు ఆమె మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా అవసరాలను తీర్చడానికి అధిక ప్రాధాన్యత తీస్తున్నామని తెలిపారు. భూలక్ష్మి మాత ఆలయం ఎదురుగా ఉన్న సీసీ రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మడిగల విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి వెంకట రెడ్డి, ట్రెజరర్ శ్యాంప్రసాద్, సభ్యులు మట్టారెడ్డి, రామకృష్ణా రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, జనార్దన్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో జోరుగా
అక్రమ సివరేజీ కనెక్షన్లు

శుభోదయ కాలనీలో అక్రమ సివరేజ్ కనెక్షన్‌ను సిబ్బందితో తొలగిస్తున్న జలమండలి జీఎం, తదితరులు

మన్సూరాబాద్, మే 27: హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్బీ అధికారుల పర్యవేక్షణ లోపంతో మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అక్రమ సివరేజ్ కనెక్షన్ లు ఎక్కువ అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొత్తగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలకు అక్రమంగా డ్రైనేజీ వ్యవస్థను కలుపుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదని కాలనీ లవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ సివరేజ్ కలెక్షన్లతో జలమండలి ఆదాయానికి భారీగా గండి పడుతుండగా.. ఇదంతా జలమండలికి చెందిన అధికారులు, సిబ్బంది ప్రోద్బలంతోనే జరుగుతున్నాయని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మన్సూరాబాద్ డివిజన్ శుభోదయ కాలనీ లో ఆదివారం రాత్రి ఓ నిర్మాణ దారుడు నూతన బహుళ అంతస్తుల భవనానికి సంబంధించిన సివరేజ్ కనెక్షన్ ను ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కలుపుకున్నాడు. ఈ విషయంపై స్థానికులు ప్రశ్నించగా సంబంధిత అధికారుల సూచనల మేరకే కనెక్షన్ ను కలుపుకున్నానని అతను చెబుతుండడం గమనార్హం. విషయాన్ని స్థానికులు జలమండలి జీఎం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మంగళవారం ఉదయం ఆయన సిబ్బందితో ఆ భవన అక్రమ సివరేజ్ కనెక్షన్‌ను తొలగించారు. అక్రమ కనెక్షన్ తీసుకున్న భవన నిర్మాణ దారుడిపై జరిమానా,ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. డివిజన్‌లో జరుగుతున్న అక్రమ సివరేజ్ కనెక్షన్లు పై ఉన్నతాధికారులు, జలమండలి విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ అండ

బాధిత కుటుంబానికి ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, మే 27: పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతనమైన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)అండగా ఉంటుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. చైతన్యపురి డివిజన్ పరిధి సాయినగర్ కాలనీకి చెందిన రాధ కిడ్నీకి సంబంధించిన సమస్యలతో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స నిమిత్తం చేరారు. చికిత్స ఖర్చులను భరించలేని స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందించి సీఎం సహాయ నిధి ద్వారా రూ. 1.50 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించి సదర పత్రాన్ని బాధిత కుటుంబానికి మంగళవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చంపాపేట, మే 27: ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, 18 చుక్కల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వేణు కుమార్ చుక్కల అన్నారు. శ్రీశ్రీశ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ చైర్మన్ దండేటి కార్ భగవతి జీ ఆధ్వర్యంలో మంగళవారం చంపాపేట ఎర్రపోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. మాత అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నెల నెల అన్నదాన కార్యక్రమాలు, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మాత అన్నపూర్ణేశ్వరి అన్నదాన ట్రస్ట్ చైర్మన్ భగవత్ జీ మాట్లాడుతూ, చంపాపేటలో తమ సంస్థ ఆధ్వర్యంలో 25 నెలలుగా అమావాస్య రోజు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మర్రి అరుంధతి ఆస్పత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 500 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల సంతోష్ సుశీల్ కుమార్, ఎల్బీనగర్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, ఎర్ర పోచమ్మ, నల్ల పోచమ్మ దేవాలయ చైర్మన్ దాసరి కృష్ణారెడ్డి, తింగ్లీకర్ రాజేష్, ఆడేలా రాజా, కంటే కార్ తిలక్ రాజ్, జమాల్పూర్ శివ, ఘనసాల వెంకటేష్, ఉపేంద్ర చారి, శ్రీనివాస్‌నాయక్, మధు, ప్రసాద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో జాగ్రత్తగా ఉండాలి

మేడ్చల్, మే 27:వాహనాలు తనిఖీ చేసే సమయంలో, పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి అన్నారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన వాహన తనిఖీ కేంద్రాన్ని(చెక్‌పోస్ట్)ను మంగళవారం ఆయన ఏసీపీ శంకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఇటీవల శంషాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో పెట్రోలింగ్ వాహనంపైకి లారీ దూసుకువచ్చి ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రగాయాలపాలైన ఘటన జరిగిన నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం మేడ్చల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య, క్రైం రేట్, కేసుల నమోదు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. బక్రీద్ పండగ సమీపిస్తున్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ, డీఐ కష్ణ ప్రసాద్, ఎస్సైలు అశోక్, శ్రీనివాస్, మన్మద్‌రావు, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల బాధితులు
ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఇళ్లస్థలాల బాధితులు, సీపీఎం పార్టీ నాయకులు

కందుకూరు, మే 27 :ఇళ్ల స్థలాలు చూపాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బాధితులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం పార్టీ కార్యదర్శి బుట్టి బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం 788లో, 107 సర్వే నెంబర్లలో 530 మందికి ఇళ్ల స్థలాల సర్టిఫికెట్ ఇచ్చినట్లు తెలిపారు. కానీ ఇంతవరకు ప్లాట్ల జాగాలు చూపించలేదని తెలిపారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక రకాలుగా కలెక్టర్ ఆఫీస్, ఆర్డీఓ ఆఫీస్, ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట పోరాటం చేసినట్లు తెలిపారు. పోరాటాల ఫలితంగా గత నాలుగు నెలల క్రితం సర్వే చేసినట్లు పేర్కొన్నారు. నెల రోజుల క్రితం లేఅవుట్ తయారు చేశారని, కానీ స్థలాన్ని చూపించలేదని వివరించారు . ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల్లో స్థలాన్ని చదును కోసం ప్లాన్ రెడీ చేసి బడ్జెట్ కోసం కలెక్టర్‌కి పంపుతానని, త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యేటట్లుగా చూస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో లబ్ధిదారురులు ఇందిరమ్మ, శంకరమ్మ, బాలమణి, రామలక్ష్మి, కవిత, యాదమ్మ, లక్ష్మమ్మ, అండాలు, మహేందర్, రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

గృహ హింస చట్టాలపై కాలనీవాసులకు అవగాహన

మాధవనగర్ కాలనీవాసులతోఎస్ఐ శివశంకర్

సైదాబాద్, మే 27: మహిళలపై జరుగుతున్న దాడులు, గృహ హింస నేరాలను అరికట్టడానికి పోలీసులు తీసుకుంటున్న చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైదాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం మాధవ్ నగర్ కాలనీలో కాలనీ వాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైదాబాద్ పోలీసుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ సిబ్బంది, కాలేజ్ విద్యార్థులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ శంకర్ మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న గృహ హింసకు పలు రకాల కారణాలపై మేము వివరణాత్మకంగా తెలియజేశామన్నారు. ఉమెన్ సేఫ్టీ వింగ్, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు అందించే సేవల గురించి, సహాయం కోసం సంబంధిత హెల్ప్‌లైన్ ఫోన్ నెంబర్లను అందించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రతినిధులు, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ గైడ్లుగా ఆయుష్ శాస్త్రవేత్తలు

సైదాబాద్, మే 27: ఆయుష్ మంత్రిత్వ శాఖలోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన్ అనుసంధాన్ పరిషత్ అనుబంధ సంస్థ (రాష్ట్రీయ భారతీయ చికిత్స సంపద సంస్థ) ఈ సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజస్థాన్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం పీహెచ్డీ కేంద్రంగా అనుమతి పొందిందని సంస్థ సహాయ సంచాలకులు డాక్టర్ గోలి పెంచల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ నుంచి తనతో పాటు ఆయుర్వేద అనుసంధాన అధికారి డాక్టర్ సాకేత్ రామ్, ద్రవ్యగుణ విభాగంలో అనుసంధాన అధికారి సంతోష్ మానే, సంహిత సిద్ధాంత విభాగంలో పీహెచ్డీ గైడ్లుగా అనుమతి పొందారని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోని ద్రవ్యగుణ, సంహిత సిద్ధాంతలలో ఎండి చేసిన విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాజస్థాన్ ఆయుర్వేద విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ అనుసరించి వారు నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులై పీహెచ్డీలో ప్రవేశం పొందేందుకు ఈ సంవత్సరం నుండి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

రెండు బైక్‌లు ఢీ...
ఒకరి పరిస్థితి విషమం

కందుకూరు, మే 27: రెండు బైకులు ఢీకొని ఇరువురికి గాయాలు కాగా అందులో ఒక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి... రంగారెడ్డి జిల్లా కడ్తాల్ గ్రామానికి చెందిన కడారి శివరాజు మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి బైక్ పై తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా, కొత్తూరు వద్ద హైదరాబాద్, శ్రీశైలం రహదారిపైకి వస్తుండగా అదే సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా(కల్వకుర్తి) కొండ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల శివ తన బంధువులు ఆస్పత్రిలో ఉండగా ఇంటికి వెళ్లి డబ్బులు తీసుకురావడానికి బైక్ పై శ్రీశైలం, హైదరాబాద్ రహదారిపై వస్తుండగా అదే సమయంలో రెండు బైకులు ఢీకొన్నాయి దీంతో ఇరువురికి గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అందులో కడ్తాల్ గ్రామానికి చెందిన శివ రాజు పరిస్థితి విషమంగా ఉంది. కందుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- భార్య హత్య చేసిందని ఫిర్యాదు

మృతుడు సభావత్ కిషన్ నాయక్ (ఫైల్)

వనస్థలిపురం, మే 27 : అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. వనస్థలిపురం హిల్స్ కాలనీలో నివాసముండే సభావత్ కిషన్(40) సోమవారం రాత్రి అనుమానాస్పదంగా మృతి చెందాడు. దీంతో మంగళవారం మృతి విషయం తెలుసుకున్న ఆయన కుమార్తె బిందు వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మృతుడి రెండవ భార్య అయిన శిరీష తన తండ్రిని హత్య చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాగా భార్యాభర్తలకు సోమవారం రాత్రి తీవ్ర వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శిరీష భర్తను హత్య చేసినట్లుగా అనుమానిస్తున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు, మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

పాత నేరస్తుడు అరెస్ట్ .. ఆటో స్వాధీనం

నిందితుడు నేనావతి రవీందర్ అలియాస్ రవి

మలక్ పేట, మే 27: ఆటోను దొంగిలించిన పాత నేరస్తుడిని చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి ఆటోని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామం జయరాం తండాకు చెందిన పాత నేరస్థుడు నేనావత్ రవీందర్ (31) అలియాస్ రవి నగరంలోని మిధాని డిపో సమీపంలోని గుడిసెల్లో నివాసం ఉంటాడు. ఈనెల 24న చాదర్‌ఘాట్ సూపర్ గ్యాస్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా గమనించిన పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, ఫల్టన్ వద్ద ఆటోను దొంగిలించినట్టు తెలిపాడు. నిందితుడి వద్ద నుంచి ఆటోను స్వాధీనం చేసుకున్న పోలీసులు, మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చాదర్ ఘాట్ ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి ఆధ్వర్యంలో ఎస్సై తిరుపతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదాలు జరగకుండా
శానిటేషన్ సిబ్బందికి అవగాహన

సిబ్బందికి పరికరాలు అందజేసిన బడంగ్‌పేట మున్సిపల్ కమిషనర్

అవగాహన కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, తదితరులు

బడంగ్ పేట్, మే 27: శానిటేషన్ సిబ్బంది అనుసరించవలసిన రక్షణ చర్యల గురించి కమిషనర్ సరస్వతి తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో శానిటేషన్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శానిటేషన్ సిబ్బందికి ఈసీఓ సత్యం అవగాహన కల్పించారు. జెన్ రోబోటిక్ కేరళ సంస్థ వారు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. శానిటేషన్‌కు సంబంధించిన మెళకువలను వివరించారు. రక్షణ చర్యలు, సిబ్బంది సంక్షేమం గురించి వివరించారు. ఆరోగ్యపరమైన సేఫ్టీ, కిట్స్, హెల్త్ ఇన్సూరెన్స్ సబ్సిడీ గురించి అవగాహన కల్పించారు. వృత్తిపరమైన అంశాల పైన వర్క్ షాప్ నిర్వహించారు. పీపీ కిట్స్‌ను అందజేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ సర్వసతి మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది, కామాటీలు చేస్తున్న పనిలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. కామాటీలు మ్యాన్‌హోల్స్‌లో పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు ఏ విధంగా తీసుకోవాలో శిక్షణ ఇచ్చామన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారికి అవసరమైన పరికరాలను అందజేసి, వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వర్క్ షాప్‌లో నేర్పించడం జరిగిందన్నారు. సిబ్బంది సంక్షేమం ముఖ్యమన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే పని చేయగలుగుతారన్నారు. ప్రమాదాల బారిన పడకుండా తగు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్యాంసుందర్, మేనేజర్ నాగేశ్వర్, బి. వెంకన్న, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి, హనుమంతు, భాగ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

ఘట్‌కేసర్, మే 27: ఘట్‌కేసర్ పట్టణంతోపాటు మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం వాన దంచికొట్టింది. గాలిదుమారం, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లపై వరద నీరు పారడంతో పాటు డ్రైనేజీలు పొంగిపొర్లాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గాలి వానకు చెట్లు విరిగిపడుతాయోనని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE AT: L.B.NAGAR
O.S.NO. 663 OF 2022

Between:
Rallagudam Mutyam Reddy, S/o. Late Sri Ram Reddy, Aged about 86 years, Occ: Agriculture, R/o. H-No. 6-6/4, Plot No. 5, Annapurna Nagar, Badangpet Village, Balapur Mandal, R.R.District.
...Plaintiff

AND

1. Ch.Madhava Rao, S/o. Nagaiah, Aged about 56 years, Occ: Business, R/o. H-No. 16-02-240, SBLCH. Colony, Saidabad, Hyderabad.
2. D.Naresh, S/o. Krishna Rao, Aged about 36 years, Occ: Business, R/o. H-No. 16-9-640/5, Old Malakpet, Hyderabad.
3. M.S.Raju, S/o. Not Known to the Petitioner, Aged about 61 years, Occ: Business, R/o. H-No. 3-5-181, Medicare Hospital Lane, L.B.Nagar, R.R.District. ...Defendants

To
1. Ch.Madhava Rao, S/o. Nagaiah, Aged about 56 years, Occ: Business, R/o. H-No. 16-02-240, SBLCH. Colony, Saidabad, Hyderabad.
...Defendant No. 1

Take notice that, the Plaintiff filed the above suit for Perpetual Injunction against the Defendants herein and the Notice was not served to the Defendant No. 1 and the matter posted to 12-06-2025. Therefore the Defendant No.1 herein directed to attend before the Hon'ble Court on 12-06-2025 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence as Ex-parte.

(By order of the Hon'ble Court)
Yours faithfully,
M/s. C.VENKAT REDDY, GUMMITA VENKAT REDDY, Advocates
Narsimhapuram colony, Hasthinapuram, R.R.district,
Mobile No. 9440006509, 9603080666.
Counsel for the Plaintiff

ప్రైవేట్ స్కూల్లో ఫీజులు నియంత్రించాలి

కార్పొరేటర్ జంగం శ్వేతకు వినతిపత్రం అందజేస్తున్న షేక్ మాహమూద్, తదితరులు

సైదాబాద్ మే 27 : ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టడానికి కృషి చేయాలని కోరుతూ ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతకు మంగళవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, తల్లుల సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిటీ, తల్లుల సంఘం ప్రతినిధులు షేక్ మహమూద్, అలివేలు, సంతోషి, అనిత, సాయి లక్ష్మి మాట్లాడుతూ, ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు కోసం తమ పరిధిలో పోరాటం చేయాలని, ప్రభుత్వానికి తెలిసేలా తమ గొంతు వినిపించాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ, పేద పిల్లలకు న్యాయం జరిగే విధంగా, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు కృషి చేస్తానని తెలిపారు.

వర్షాకాలంలో వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు

- నగర శుభ్రతకు స్పెషల్ డ్రైవ్‌లు
- మేయర్ గద్వాల విజయలక్ష్మి

జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి

మన్సూరాబాద్, మే 27: వర్షాకాలంలో ఎలాంటి వరద ముంపు సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంతా కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ సర్కిల్ 3, 4, 5కు చెందిన కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్ కి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధికి చెందిన అధికారులు ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్ లను సమన్వయ పరుచుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, కోవిడ్ తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రీ మాన్సూన్ క్లీనప్ పేరుతో నగర పరిశుభ్రత కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 150 డివిజన్లో 24 టీమ్‌లను ఏర్పాటు చేశామని, ప్రతి టీం లో 14 మంది వర్క్ చేస్తారని తెలిపారు. ఈ టీమ్‌లలో ప్రతి డిపార్ట్మెంట్‌కు చెందిన అధికారులు, సిబ్బంది ఉంటారన్నారు. సంబంధిత అధికారులు ప్రతి బస్తీ, గల్లీలలో తిరుగుతూ శానిటేషన్, గార్బేజ్ తదితర సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సర్కిల్‌లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు తిప్పర్తి యాదయ్య, ఇస్లావత్, సుజాత, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ, రంగా నర్సింహ గుప్తా, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, సుజాత నాయక్, పవన్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, లచ్చిరెడ్డి, వంగా మ